# Official Spokesperson's response to media queries regarding tweet by the Pakistani Prime Minister and statement by its Ministry of Foreign Affairs

June 06, 2022

---

# పాకిస్థాన్ ప్రధాన మంత్రి చేసిన ట్వీట్ మరియు ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి చేసిన ప్రకటనకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

జూన్ **06, 2022**

**పాకిస్థాన్ ప్రధాన మంత్రి చేసిన ట్వీట్ మరియు ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి చేసిన ప్రకటనకు సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“పాకిస్థాన్ చేసిన ప్రకటనలు అలాగే వ్యాఖ్యలను మేము గమనించాము.

మైనారిటీల హక్కులను పదే పదే ఉల్లంఘించే ఒక దేశం మరో దేశంలో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై వ్యాఖ్యానించడంలో అసంబద్ధత ఏంటో ఎవరైనా అర్థం చేసుకోగలరు. హిందువులు, సిక్కులు, క్రైస్తవులు ఇంకా అహ్మదీయాలతో సహా మైనారిటీలపై పాకిస్థాన్ సాగిస్తున్న వ్యవస్థాగత హింసకు ప్రపంచమంతా సాక్ష్యంగా నిలుస్తోంది.

భారత ప్రభుత్వం అన్ని మతాలకూ అత్యంత గౌరవాన్ని ఇస్తుంది. మతోన్మాదులను కీర్తించడం, వారి గౌరవార్థం స్మారక కట్టడాలు నిర్మించిన పాకిస్థాన్‌తో పోలిస్తే భారత్ వ్యవహార శైలి చాలా భిన్నంగా ఉంటుంది.

భారత్‌లో మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం అలాగే విధ్వంసకరమైన ప్రచారాన్ని చేసే బదులు, తన మైనారిటీ కమ్యూనిటీల రక్షణ, భద్రత మరియు శ్రేయస్సుపై దృష్టి పెట్టాలని పాకిస్థాన్‌ను మేము కోరుతున్నాము.”

**న్యూఢిల్లీ**
**జూన్ 06, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.